www.dainamicnews.com

# డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

నల్లగొండ | సంపుటి : 1 | సంచిక : 4 | పేజీలు : 4 | ఎడిటర్ : పరమేష్ | మంగళవారం 14 అక్టోబర్ 2025 | వెల : 4/-



## రెండో జాబితా విడుదల చేసిన పీకే..

- ఆ విషయంలో వీడని సస్పెన్స్..!
- ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై బరిలో దిగనున్న రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని గతంలో పీకే ప్రకటించారు
- అయితే ఇప్పటికే తన పార్టీ అభ్యర్థులతో రెండు జాబితాలు ప్రకటించిన ఆయన..
- రాఘోపూర్ స్థానాన్ని మాత్రం ఇంకా ఏ జాబితాలో పెట్టలేదు.



## రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దు

- రాహుల్ 'ఓటు చోరీ' వ్యాఖ్యలపై పిల్.. తోసిపుచ్చిన సుప్రీం
- ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది



## ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి

- ఇజ్రాయెల్ కనేసేట్ స్టాండింగ్ ఓవేషన్
- వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తా
- బందీల విడుదలకు కృషి చేసిన ట్రంప్‌ను యూదు ప్రజలు వేల సంవత్సరాల పాటు గుర్తుంచుకుంటారు
- శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదు.

# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

- హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయాలి
- పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలి
- విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలి
- విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలి
- సంక్షేమ హాస్టళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ కీలక సూచనలు



హైదరాబాద్

సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయాలన్నారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సంక్షేమశాఖలపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో - మిగతా3లో



## నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది?

- "మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం
- నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం
- మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలి
- అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం
- కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించాం.
- "నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు
- నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. " కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నాం. ఇవాళ రాత్రి లేదా రేపు అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది" అని ఆయన తెలిపారు.



# భూముల ధరలకు రెక్కలు

- పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది.
- బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది.
- తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి
- గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది
- తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది
- తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.

హైదరాబాద్

దేశంలో కొన్ని నెలలుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది. బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది. ఇక భూముల ధరలు కూడా ఇలాగే మారుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి. గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది. దీంతో బంగారం లాగానే భూములు పేదలకు దూరమవుతున్నాయి. ప్రస్తుతం మధ్య తరగతికి అందుబాటులోనే ఉన్నాయి. కానీ తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.తెలంగాణ రాష్ట్రం ఆస్తుల మార్కెట్ రేట్లను సమకాలీన విలువలకు సరిపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) సరిహద్దుల్లోపల, భూమి విలువలు సగటున 30% నుంచి 50% వరకు ఎగబాకనున్నాయి. ఫ్లాట్లు, అపార్ట్‌మెంట్ల విషయంలో ఈ పెరుగుదల 50% దాటవచ్చు, కొన్ని ప్రదేశాల్లో - మిగతా3లో

## విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.



డైనమిక్

CELL : 96523 03089



## భూటాన్ వల్లే బెంగాల్‌లో వరదలు.. పరిహారం చెల్లించాలి

- "భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది
- రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోంది
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు..

కరూర్ కేసు సీబీఐకి అప్పగింత

న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు

మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం



# ప్రతి నెల 100కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ






**జిల్లా పోలీసుల కృషి ఫలితం**

**7.15 కోట్ల విలువైన 842 మొబైల్స్ బాధితులకు తిరిగి అందజేత**

**ఈరోజు మరో 102 మొబైల్స్ బాధితుల చేతికి**



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం మొబైల్ ఫోన్ రికవరీ మేళా ఘనంగా జరిగింది. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రజలు పోగొట్టుకున్న 102 మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ నాయకత్వంలో పోలీసు బృందం శ్రమించి పెద్ద మొత్తంలో ఫోన్లను తిరిగి యజమానులకు అందించింది. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ తెలిపారు, ఈ ఏడాది ఆరో దఫాగా మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నామని, ఇప్పటివరకు 7 కోట్ల 15 లక్షల రూపాయల విలువైన 842 మొబైల్స్‌ను ప్రజలకు తిరిగి అందజేశామని చెప్పారు. ఈరోజు అందజేసిన 102 ఫోన్లు సూర్యాపేట పోలీసుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ఈ ఫోన్లు ట్రేస్ చేసి తెప్పించామని తెలిపారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ ప్రతి వ్యక్తి జీవితంలో విడదీయరాని భాగమని, దాని ద్వారా కమ్యూనికేషన్‌తో పాటు విద్య, బ్యాంకింగ్, వ్యక్తిగత సమాచార నిల్వ జరుగుతుందని చెప్పారు. మొబైల్ చోరీ లేదా పోగొట్టుకున్నా, కేవలం ఫోన్ కాదు, విలువైన వ్యక్తిగత సమాచారం కూడా కోల్పోతున్నా మని హెచ్చరించారు. సెల్ ఫోన్ దొంగతనాల నివారణకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ (%ణూు%) ఏర్పాటు చేసిన %జజు×=% పోర్టల్ (%ష్ట్రజూం://ఱఱఱ.ఎవఱతీ.స్త్రశీఙ.ఱఅ%) ద్వారా దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్స్‌ను బ్లాక్ చేయడం, ట్రేస్ చేయడం సాధ్యమని వివరించారు. మొబైల్ పోయిన వెంటనే %జజు×=% పోర్టల్‌లో నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ కొనుగోలు చేసే వారు షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్లు కొనుగోలు చేయడం వల్ల అమాయకులు మోసాలకు గురవుతున్నారని తెలిపారు. "అత్యాశకు పోవద్దు, అధిక వడ్డీ ఆశకు అసలు కోల్పోవద్దు" అని హెచ్చరించిన ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని చెప్పే సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మవద్దని సూచించారు. అపరిచితుల నుండి వచ్చిన లింకులు, బహుమతులు, లోన్ల ఆఫర్లు, సిబిఐ లేదా సిఐడి పేర్లతో వచ్చే కాల్స్ అన్నీ మోసపూరితమని తెలిపారు. "డిజిటల్ అరెస్ట్" అనే పదం మోసగాళ్లు వినియోగించే అబద్ధమని ప్రజలకు అవగాహన కల్పించారు. "ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్" అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజా భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ పరిసరాల్లో అక్రమాలు, అసాంఘిక చర్యలు గమనించినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచ బడతాయని తెలిపారు. మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఫోన్లు తిరిగి దొరకవని అనుకున్న సందర్భంలో పోలీసు శాఖ టెక్నాలజీని ఉపయోగించి తిరిగి అందించడం హృదయపూర్వకంగా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది మరియు బాధితులు పాల్గొన్నారు.

# మండలాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలి





**డైనమిక్,నల్లగొండ బ్యూరో :** మండల ప్రత్యేక అధికారులు మండలాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇంకా ప్రారంభించని ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, ముఖ్యంగా అకాల వర్షానికి దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ప్రత్యేక అధికారులు అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలను తనిఖీ చేయాలని, అలాగే మండల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులను సైతం పర్యవేక్షించాలని చెప్పారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించి నమోదును పెంచాలని డీఈవో బిక్షపతిని ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మిస్తున్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులతో అనేకమంది మరణిస్తున్నారని, ఇందుకు గాను వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా సిపిఆర్ పై అవగాహన శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ను ఆదేశించారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఆర్ పై అవగాహన కై ఈ నెల 13 నుండి 17 వరకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఆయా శాఖల ద్వారా అవసరమైన వారి పేర్లను పంపిస్తే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సిపిఆర్ ప్రాధాన్యత ,గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ద్వారా ప్రథమ చికిత్స అందించే అంశంపై రూపొందించిన ప్రతిజ్ఞను సమావేశానికి హాజరైన వారందరితో చేయించారు. ఈ నెల 24 లోగా జిల్లాలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు పంపించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు. కాగా ఈ సోమవారం 90 మంది వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించగా, అందులో 45 రెవెన్యూ శాఖకు సంబంధించి రాగా, మరో 45 వివిధ శాఖలకు వచ్చాయి.

# పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**


**అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం**

**జిల్లా వ్యాప్తంగా 152 అర్జీలు స్వీకరణ**



**డైనమిక్, ఎపి బ్యూరో** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలను సమయానికి, నాణ్యత తో పరిష్కరించడం ప్రతి అధికారికీ ప్రధాన బాధ్యతగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. సోమవారం పల్నాడు కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ సమావేశంలో జిల్లాలో ని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజా అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి తదితర అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ వేదికలో మొత్తం 152 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ "అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా, నాణ్యతతో ప్రజల సంతృప్తి దిశగా ముందుకు సాగాలి. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలి" అని పేర్కొన్నారు. అలాగే, అర్జీలు రీ-ఓపెన్ అయ్యే పరిస్థితులు తలెత్తకుండా సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పరిధి వెలుపల ఉన్న సమస్యలను సంబంధిత శాఖలకు తక్షణం పంపి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీసీ ఆధ్వర్యంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం



**డైనమిక్,కారంపూడి** మండల పరిషత్ కార్యాలయం కారంపూడిలో ఐటీసీ మరియు ఆసిస్ట్ సంస్థల ఆధ్వర్యంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పంచాయతీ కార్య దర్శులు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించడం ద్వారా పర్యావరణహితం, ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుందని వివరించారు. పిఓ రత్నకుమార్ మాట్లాడుతూ పి.పి.టి పద్ధతి ద్వారా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పై సవివరంగా సూచనలు ఇచ్చారు. రిసోర్స్ పర్సన్ బుల్లయ్య మాట్లాడుతూ ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేసి వాటిని అమ్మడం లేదా ఎరువుల తయారీలో ఉపయోగించడం ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛ రథాలను వినియోగించి చెత్తను సమర్థవంతంగా సేకరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కసిన్యా నాయక్, ఏపీవో వెలుగు రంగారెడ్డి, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, శ్రీనివాస్, అనిల్ కుమార్, ఏసోబు, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సుబ్బారావు, సతీష్, చెన్నకేశవరెడ్డి, సర్పంచులు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. తరువాత గోడ పత్రికలు, కరదీపికలు ఆవిష్కరించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ళ5:23 ూవీ, 10/13/2025ి ూ ూఖతీఖఎవంష్ట్ర ఱఎఖఎఱష%: జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం
పిర్యాదులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్

డైనమిక్,సూర్యాపేట బ్యూరో


జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ (ఐపీఎస్) స్వయంగా పిర్యాదుదారులను కలుసుకుని వారి అర్జీలను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ప్రతి పిర్యాదును చట్ట పరిమితుల్లోనే సమీక్షించి, న్యాయం జరిగేలా సంబంధిత అధికారులను వేగంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, "ప్రతి పిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా పోలీస్ వ్యవస్థ కట్టుబడి పనిచేస్తుంది. ప్రజలు ఎటువంటి సంకోచం లేకుండా తమ సమస్యలను తెలియజేయాలి" అని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712686057 ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని ఎస్పీ సూచించారు.
%ళ5:23ూవీ, 10/13/2025ిూూఖతీఖఎవంష్ట్ర ఱఎఖఎఱష: ఖ
ళ5:29ూవీ, 10/13/2025ిూూఖతీఖఎవంష్ట్ర ఱఎఖఎఱష%: స్వల్పకాలిక వాహన కార్మికులందరికీ జీవిత బీమా ఉండాలి : కలెక్టర్ ఇలా త్రిపాటి

డైనమిక్,నల్గొండ బ్యూరో

వాహనాల ద్వారా స్వల్పకాలిక పనులు చేసే ప్రతి ఒక్కరూ జీవిత బీమా సౌకర్యాన్ని తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం అమెజాన్, జొమాటో, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల్లో డెలివరీ బాయ్స్, డ్రైవర్లు, వాహన కార్మికులు వంటి స్వల్పకాలిక కార్మికుల సంఖ్య విపరీతంగా పెరిగిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, "ఇలాంటి వర్గానికి రక్షణగా వివిధ బ్యాంకులు సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నాయి. ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు రూ.2 లక్షలు, అంగవైకల్యం కలిగితే రూ.1 లక్ష పరిహారం లభిస్తుంది" అని వివరించారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, అధికారులు ఈ పథకం గురించి విస్తృత అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే వాహన కార్మికులు, డెలివరీ సిబ్బంది అందరికీ ఈ బీమా వర్తించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ త్రిపాటి మాట్లాడుతూ, "18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వారందరూ ఆధార్, మొబైల్ నంబర్ వంటి వివరాలతో ఈ బీమాకు దరఖాస్తు చేసుకోవచ్చు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ వై. అశోక్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**పిర్యాదులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్**



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ (ఐపీఎస్) స్వయంగా పిర్యాదుదారులను కలుసుకుని వారి అర్జీలను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ప్రతి పిర్యాదును చట్ట పరిమితుల్లోనే సమీక్షించి, న్యాయం జరిగేలా సంబంధిత అధికారులను వేగంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, "ప్రతి పిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా పోలీస్ వ్యవస్థ కట్టుబడి పనిచేస్తుంది. ప్రజలు ఎటువంటి సంకోచం లేకుండా తమ సమస్యలను తెలియజేయాలి" అని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712686057 ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని ఎస్పీ సూచించారు.

## స్వల్పకాలిక వాహన కార్మికులందరికీ జీవిత బీమా ఉండాలి : కలెక్టర్ ఇలా త్రిపాటి



**డైనమిక్,నల్గొండ బ్యూరో** వాహనాల ద్వారా స్వల్పకాలిక పనులు చేసే ప్రతి ఒక్కరూ జీవిత బీమా సౌకర్యాన్ని తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం అమెజాన్, జొమాటో, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల్లో డెలివరీ బాయ్స్, డ్రైవర్లు, వాహన కార్మికులు వంటి స్వల్పకాలిక కార్మికుల సంఖ్య విపరీతంగా పెరిగిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, "ఇలాంటి వర్గానికి రక్షణగా వివిధ బ్యాంకులు సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నాయి. ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు రూ.2 లక్షలు, అంగవైకల్యం కలిగితే రూ.1 లక్ష పరిహారం లభిస్తుంది" అని వివరించారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, అధికారులు ఈ పథకం గురించి విస్తృత అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే వాహన కార్మికులు, డెలివరీ సిబ్బంది అందరికీ ఈ బీమా వర్తించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ త్రిపాటి మాట్లాడుతూ, "18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వారందరూ ఆధార్, మొబైల్ నంబర్ వంటి వివరాలతో ఈ బీమాకు దరఖాస్తు చేసుకోవచ్చు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ వై. అశోక్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణుల అభిప్రాయాలతో డిసిసి అధ్యక్షుని ఎంపిక

## సంఘటన్ సృజన్ అభియాన్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి : ఏఐసిసి పరిశీలకుడు సారత్ రౌత్



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఐసిసి పరిశీలకుడు సారత్ రౌత్ తెలిపారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని చెప్పారు.

**గుజరాత్ నుంచి రాజస్థాన్ వరకు విజయవంతమైన ప్రక్రియ**

ఈ కార్యక్రమాన్ని మొదట గుజరాత్‌లో విజయవంతంగా ప్రారంభించి, అనంతరం మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, ఝూర?ండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కూడా పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరించి డిసిసి అధ్యక్షులను ఎంపిక చేశామని ఆయన వివరించారు.

**భారత్ జోడో యాత్రతో సమైక్యత బాటలో కాంగ్రెస్**

రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, యువతను కలవడం, దేశ సమైక్యతను కాపాడడం కోసం భారత్ జోడో యాత్రను కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు, అలాగే మణిపూర్ నుండి ముంబై వరకు నిర్వహించారని సారత్ రౌత్ పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షుని ఎంపికలో యువతకు ప్రాధాన్యత ఇస్తామని, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుండి ఆరుగురు పేర్లు ఏఐసిసికి పంపుతామని తెలిపారు. వారిలో ఉత్తమమైన వ్యక్తిని ఎఐసిసి ఎంపిక చేస్తుందని చెప్పారు.

**పర్యటనలో పార్టీ శ్రేణులతో సమాలోచనలు**

జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాలను సందర్శిస్తూ పార్టీ కార్యకర్తలతో పాటు పౌర సమాజ ప్రతినిధులు, ఎన్జీవోలను కలుస్తానని ఆయన అన్నారు. పార్టీ కోసం లాభాపేక్ష లేకుండా కృషి చేసే నాయకులను ప్రాధాన్యంగా పరిగణిస్తామని చెప్పారు.

**ప్రభుత్వం–పార్టీ బలోపేతానికి సమన్వయం**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రభుత్వం%-%పార్టీ రెండూ సమన్వయంతో ముందుకు సాగేట్టు డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని సారత్ రౌత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పిసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు, ఓబీసీ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ చైర్మన్లు అరుణ్ కుమార్, నరేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ, ప్రగడ కిషన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మండల పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్, తూముల సురేష్ రావు, కోతి గోపాల్ రెడ్డి, కందాల వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవ రావు, దండి రమేష్, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు కక్కిరెని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్, కోదాడ, హుజుర్‌నగర్ మండల, బ్లాక్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట







**వినుకొండలో నిరసన ర్యాలీ**

**డైనమిక్, వినుకొండ బ్యూరో** నకిలీ మద్యం తయారీని అరికట్టాలని, కూటమి ప్రభుత్వంపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) పోరుబాట పట్టింది. ఈ క్రమంలో, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు సోమవారం వినుకొండ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.. వైసీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. 'నారా వారి సారా వద్దు, నకిలీ మద్యం తో ప్రజల ప్రాణాలు తీయవద్దు' అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం, మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఎక్సైజ్ సీఐ కి మరియు ఎస్సై కి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం తయారు చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వంపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, కూటమి నాయకులు తమ జేబులు నింపుకునేందుకు నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ చాలా మంది ప్రాణాలను బలిగొన్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమకు అనుకూలంగా ఉన్న ప్రైవేట్ వ్యక్తులకు మద్యం తయారు చేయడానికి అనుమతులు ఇచ్చిందని, నకిలీ మద్యం తయారు చేసిన వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. "నారా చంద్రబాబు నాయుడు గారు నకిలీ మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయడానికి తమకు అనుకూలంగా ఉండే సిట్ అధికారులను నియమించారు. మేము సిట్ అధికారులతో కాకుండా, ఈ కేసును సీబీఐకి ఇచ్చి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సీబీఐ విచారణ జరిగితేనే కల్తీ మద్యం తాగి చనిపోయిన కుటుంబాలకు న్యాయం జరుగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. తమ వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైన్ షాపులను ప్రభుత్వమే నడిపి ఎటువంటి కల్తీ లేకుండా చేసిందని బ్రహ్మనాయుడు గారు గుర్తు చేశారు. వెంటనే సీబీఐ విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని, నకిలీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వైన్ షాపుల కేటాయింపులో జరిగిన అవకతవకలను గుర్తించి లైసెన్సులు రద్దుచేసి మద్యం షాపులు మళ్లీ ప్రభుత్వాలే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కో కన్వీనర్, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం





**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి గారిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాదిగ రిజర్వేషన్స్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) ప్రకటించింది. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల జెండాలతో నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌కి షరతులతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ, "భారతదేశానికి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు. ఆ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం అంటే మొత్తం భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేసినట్టే. ఈ దాడిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, దాడికి పాల్పడినవారిని, అలాగే దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలి" అని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వీఎచ్‌పీఎస్ జాతీయ నాయకుడు కర్ల విజయరావు, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, ఇంజమూరి మల్లయ్య, ఎంఎస్పీ జిల్లా నాయకులు మారపంగు రామాంజి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య, ఎంఎస్పీ జిల్లా నాయకుడు బచ్చలకూరి వెంకన్న, మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి మాదిగ, ఎస్‌కే మౌలానా, బైరపంగు విజయ్, బొర్రా సునీల్, రంజిత్‌కుమార్, పట్టణ నాయకులు మొండికత్తి గోపీచంద్, చెరుకుపల్లి సతీష్, మొండికత్తి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో ప్రజావాణి కార్యక్రమం

## 57 ఫిర్యాదులు స్వీకరణ





**ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి**

**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 57 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు వెంటనే సంబంధిత శాఖలకు అందించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులు సూచించారు.

ఫిర్యాదుల వివరణ

ఈరోజు ప్రజావాణిలో భూముల సంబంధిత 20 ఫిర్యాదులు, డిపి ఓకు 6, మున్సిపల్ కమిషనర్‌లకు 6, స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారికి 4, ఇతర శాఖల అధికారులకు 21 ఫిర్యాదులు రావడం జరిగింది. మొత్తం 57 ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరిగింది.

జిల్లా అధికారులు మరియు సిబ్బంది హాజరు

ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్, డిఎప్, డివివి అప్పారావు, హౌజింగ్ పీ డి సిద్ధార్థ్, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, డీసీఓ పద్మ, డిఇఓ అశోక్, డీఏఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టీడెంట్లు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులు అన్ని ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి ఆలస్యం లేకుండా పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.

## నల్గొండ జిల్లా ఇసుక తవ్వకాల సమగ్ర నివేదిక వెబ్‌సైట్‌లో అందుబాటులో 25వ తేదీ లోగా సూచనలు, అభ్యంతరాలు పంపాలని సూచన



**డైనమిక్,నల్గొండ బ్యూరో** నల్లగొండ జిల్లాలోని ఇసుక తవ్వకాలపై వివిధ శాఖల నివేదికలను సమన్వయం చేసి రూపొందించిన జిల్లా సమగ్ర నివేదిక ను నల్గొండ జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://nalgonda.telangana.gov.inలో అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొంటూ, ఇసుక తవ్వకాలపై సాంకేతిక శాఖలైన నీటిపారుదల, గనులు, భూగర్భ జల వనరులు, టీఎస్ఎంఐడిసి, అటవీ, రెవెన్యూ, ముఖ్య ప్రణాళిక శాఖల నుండి సమాచారం సేకరించి సమగ్ర నివేదికను సిద్ధం చేసినట్లు చెప్పారు.పౌరులు, సంస్థలు లేదా ఇతర భాగ స్వాములు జిల్లా సమగ్ర నివేదిక లో ఏవైనా సందేహాలు, సూచనలు లేదా అభ్యంతరాలు ఉన్న పక్షంలో ఈ నెల 25 అక్టోబర్ 2025లోగా admgnlg@gmail.com మెయిల్‌కు పంపవలసిందిగా ఆయన కోరారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని తుది నివేదిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**డైనమిక్, నల్గొండ బ్యూరో** నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 35 మంది అర్జీదారుల సమస్యలను స్వయంగా విని, సంబంధిత పోలీస్ అధికారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ప్రజలకు చేరువగా పోలీసు శాఖ**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా గ్రీవెన్స్ డేలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా శాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**ఫిర్యాదులపై వేగవంతమైన స్పందనకు ఆదేశాలు**

పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి, వారి వినతులను శ్రద్ధగా స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరమైన చర్యల ద్వారా బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు.

## సూర్యాపేటలో దీపావళి పండుగ వేళ బాణాసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి

**జిల్లా ఎస్పీ నరసింహ**




**డైనమిక్,సూర్యాపేటబ్యూరో** దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా (టపాకాయలు) విక్రయాలకు అధికారుల అనుమతులు తప్పనిసరి అని జిల్లా ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యతగా ఉందని, అందువల్ల ఈ విధమైన నియంత్రణలు అవసరమని ఆయన వివరించారు. అధికారుల సూచనల మేరకు మాత్రమే విక్రయం ఎస్పీ నరసింహ అన్నారు, "సర్టిఫైడ్ ప్రదేశాల్లోనే క్రాకర్స్ విక్రయం జరగాలి. అనుమతి లేకుండా ఇతర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం నిషిద్ధం. ఇది ప్రమాదాలను నివారించడానికి తీసుకున్న కీలక చర్య."అంతేకాక, బాణాసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేస్తున్నా మని చెప్పారు. ఎక్స్‌ప్లోజివ్ యాక్ట్ ప్రకారం నిబంధనలను ఉల్లంఘించిన విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


**క్రాకర్స్ విక్రయదారులకు ముఖ్య సూచనలు**

అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి.గుర్తించిన ప్రదేశాల్లోనే విక్రయం జరపాలి.భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి.క్యూ ఏర్పాట్లు, జనరద్దీ నియంత్రణ కలిగి ఉండాలి నియమాలను మించి ధరలు వసూలు చేయరాదు.ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయాలి.జనసంచారం ఎక్కువ ప్రాంతాల్లో షాపులు పెట్టరాదు.దుకాణాల మధ్య కనీస దూరం పాటించాలి.అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలి విద్యుత్ లైన్ల దగ్గర బాణాసంచా నిల్వ చేయరాదు.చిన్నపిల్లలు విక్రయంలో పాల్గొనరాదు.

**ప్రజల భద్రతపై ప్రధాన దృష్టి**

జనం ఈ పండుగను సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రత, ప్రమాద నివారణ ప్రధాన లక్ష్యంగా తీసుకున్న చర్యల ద్వారా ఉత్సవాల సౌభాగ్యాన్ని మరియు ఆనందాన్ని పెంచడమే పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు.

## ఉధృతంగా పొంగుతున్న ఎర్రవాగు



**డైనమిక్,ఇంకొల్లు** ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామం వద్ద ఎర్ర వాగు ఉదృతంగా ప్రవహిస్తున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలకు ఎర్రవాగు పొంగి పొర్లుతున్నది. దీంతో పాతమద్రాసు రోడ్డుపై రాకపోకలు స్థంభించాయి. వాగు ఉధృతికి ఒంగోలు-ఇంకొల్లు మధ్య రాకపోకలు నిలిపివేశారు. వాగు భయంకరంగా ప్రవహిస్తు న్నది. దీంతో ఇంకొల్లు తహశీల్దారు ఏ.వి.యస్ శ్రీనివాసరావు, ఇంకొల్లు ఎస్సై సురేష్‌లు వాగు వద్ద అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేశారు. వాగు దాటి ఎవరూ రాకపోకలు సాగించవద్దని కోరారు.

# మన ఆలోచన మారితే అదే నిజమైన మార్పు

**యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్...**

**విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో ఘనంగా ముగిసిన వరల్డ్ మెంటల్ హెల్త్ వారోత్సవాలు**




**డైనమిక్,గుంటూరు** జీవితంలో ప్రతి సారి బయట మార్పు కనిపించకపోయినా, మన ఆలోచన మారితే అదే నిజమైన మార్పు అని యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్ తెలిపారు. చేబ్రోలు మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో సైకాలజీ టీమ్, సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన "వరల్డ్ మెంటల్ హెల్త్ డే %-% 2025" వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని "హీలింగ్ మైండ్స్" అనే థీమ్‌తో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్ మాట్లాడుతూ, "మార్పు లేని మార్పును గుర్తించగల దృష్టి కలిగి ఉండాలి. ప్రతి వ్యక్తి తన విజయానికి తానే అనుమతి ఇవ్వాలి. 'విజయానికి స్వయంగా అనుమతి ఇవ్వడం' ద్వారా మనలోని సామర్థ్యాన్ని వెలికితీయవచ్చు," అని అన్నారు. అలాగే, జీవితంలో ఎదురయ్యే సంఘటనలకు కృతజ్ఞత తెలిపే అలవాటు పెంపొందించుకోవాలని సూచిస్తూ, 'కృతజ్ఞతా లేఖ' రాయడం ద్వారా ఆలోచనల్లో సానుకూలత పెరిగి మనసుకు ప్రశాంతత లభిస్తుందని వివరించారు. మానవ మేధస్సు మూడు స్థాయిలలో పనిచేస్తుందని %-% స్పృహ, ఉపస్పృహ, అవచేతన ఈ స్థాయిలను అర్థం చేసుకున్నప్పుడు భావోద్వేగాలను నియంత్రించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో 90 శాతం విద్యార్థులు సెల్‌ఫోన్‌లలో ఇరుక్కుపోయి సమయాన్ని, ఆరోగ్యాన్ని, ఆలోచనలను వృథా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. "మొబైల్‌లో గంటల తరబడి గడిపి చివరికి మనకు ఏమి దక్కుతోంది? అని మనమే మనల్ని మనం ప్రశ్నించుకోవాలి," అని పిలుపునిచ్చారు. మొబైల్ వాడకం అవసరమైన పరిమితుల్లో మాత్రమే ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ టీవీలు, సినిమాలు, కెమెరాలను కూడా భర్తీ చేసిందని, ఇది ఇప్పుడు జీవితంలో ప్రధాన సాధనంగా మారిందని చెప్పారు. అయితే దాని వాడకంలో నియంత్రణ అవసరమని హెచ్చరించారు. అతిగా మొబైల్ వాడటం వల్ల శరీర ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, కళ్లకు, మెదడుకు భారం పెరుగుతోందని వివరించారు. విద్యార్థులు మొబైల్‌ను తెలివిగా వినియోగించుకోవాలని, తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని పుస్తక పఠనం మరియు జ్ఞానార్జన పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 117 ఫిర్యాదులు స్వీకరణ

**డైనమిక్,ఎపి బ్యూరో** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్పీ %దీ%. కృష్ణా రావు, ఐపిఎస్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ, ఆర్థిక, ఆస్తి, మోసం వంటి సమస్యలకు సంబంధించి మొత్తం 117 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

**ఎస్పీ సూచనలు :** సభలో శ్రీ ఎస్పీ ప్రజా సమస్యలపై మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, త్వరితగతిన పరిష్కరించడం కోసం సిబ్బందిని మార్గదర్శనం చేశారు. ప్రజల సమస్యలను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహకారం అందించారు.

ముఖ్యమైన ఫిర్యాదులు



**1. కంచర్ల కోటేశ్వరమ్మ మోసం కేసు**

వినుకొండ పట్టణానికి చెందిన కంచర్ల కోటేశ్వరమ్మ భర్తకు లారీ కొనుగోలు కోసం అడిగిన రుణాన్ని ముప్పాళ్ల మల్లికార్జున, ఎండ్లూరి అరుణలు మోసం చేసి, ఫిర్యాదిని అసభ్యకరంగా తిట్టినట్లు ఫిర్యాదు. ఫిర్యాది తనఖా రిజిస్ట్రేషన్ రద్దు చేసుకోవాలని కోరారు.

**2. గుంజా వెంకటేశ్వర్లు ఆస్తి సమస్య**

బొల్లాపల్లి మండలం షోలాయపాలెం గ్రామానికి చెందిన గుంజా వెంకటేశ్వర్లు తన 8 ఎకరాల భూమి మరియు నాలుగు ఇండ్లపై తమ్ముళ్ల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుమారులు ఆస్తిని అమ్మనివ్వకుండా సమస్య సృష్టిస్తున్నారు.

**3. కర్రావుల శ్రీకాంత్ ఉద్యోగ మోసం**

దుర్గి గ్రామానికి చెందిన శ్రీరామ్ సాయి చక్రవర్తి ఫిర్యాదు ప్రకారం, కర్రావుల శ్రీకాంత్ 2,00,000/- రూపాయలు తీసుకుని సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇవ్వనట్టు మోసం చేశారు.

**4. ఎర్రపాటి లక్ష్మీరాజ్యం లోన్ సమస్య**

రెంటచింతలకు చెందిన ఎర్రపాటి లక్ష్మీరాజ్యం తన టైలరింగ్ షాప్ కోసం తీసుకున్న 5,60,000/- రూపాయల నగదు లోన్‌లో మిగిలిన 2,60,000/- రూపాయలు ఇవ్వకుండా ఇబ్బంది కలిగిస్తున్నారు.

**5. ఆన్లైన్ పెట్టుబడి మోసం**

శావల్యపురం మండలం మతుకుమల్లి గ్రామానికి చెందిన ఎర్రగుంట సంపంగిరావు 7,00,000/- రూపాయలు పెట్టుబడి చేయగా, తరువాత ఫోన్ ద్వారా సంప్రదించలేని విధంగా మోసం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం కల్పించడానికి ప్రాంతీయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**డైనమిక్, మంగళగిరి** ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. సోమవారం మంగళగిరి మండలం కాజా గ్రామంలో రైతు సేవా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు దశలు, సిబ్బంది చేపట్టాల్సిన అంశాలు, పరికరాల పనితీరు, రైతులకు చేసే సూచనలు, బస్తాలు ఏర్పాటు, రవాణా ఛార్జీల చెల్లింపు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. వాటిపై సిబ్బందికి గల అవగాహనను పరిశీలించారు. సమీపంలో ఉన్న వేయింగ్ బ్రిడ్జిని స్వయంగా తనిఖీ చేసి లెక్కింపు విధానాన్ని పరిశీలించారు. అన్నదాతకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ఉండాలని పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఏ రైతు వద్ద ఎంత ధాన్యము వస్తుందో ముందే పరిశీలించి, దానికి కావలసిన గోనె సంచులు ముందే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామ వ్యవసాయ అధికారులు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు నియమించిన సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు ధాన్యం విక్రయించడానికి వచ్చే రైతులకు ఇబ్బందులు సృష్టించరాదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వి.ఏ.ఏ. లు జాగ్రత్త వహించాలని, రైతులకు ఎంతో ఓర్పుగా సమాధానం చెప్పాలని వారిని ఆదేశించారు. ఈ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ప్రతి మండలంలో మండలస్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని, దానికి తగిన ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు వారి ధాన్యాన్ని దళారుల ద్వారా అమ్మి మోసపోకుండా తగిన ఏర్పాట్లు జిల్లా వ్యాప్తంగా చేయాలని, అలా కాని పక్షంలో ఆయా సిబ్బంది మీద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి అధికారి భాధ్యత వహించాలని, ఏ ఒక్క రైతుకూడా ఎటువంటి ఇబ్బంది పడకూడదని తెలిపారు. ధాన్యం కొనుగోలులో వేర్వేరు స్థాయిలో భాగస్వాములు కానున్న వ్యవసాయ, రెవెన్యూ, రోడ్డు రవాణా, లీగల్ మెట్రాలజీ, వివిధ శాఖల వారందరూ పరస్పర సహకారంతో వ్యవహరించి ఈ ప్రక్రియను విజయవంతం చేయవలసిందిగా సూచించారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె. తులసి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో చేపట్టే అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఖరీఫ్ 2025 - 26 సంవత్సరంలో గ్రేడ్ -ఏ రకానికి క్వింటాలుకు రూ.2,389 సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2,369 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. జిల్లాలో మొత్తం 177 రైతు సేవ కేంద్రాలను 45 క్లస్టర్ పాయింట్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు, కల్లాల వద్ద ధాన్యం వాహనాల్లోకి ఎక్కించటానికి అయ్యే హమాలి ఖర్చు, మిల్ పాయింటుకు చేర్చడానికి రవాణా ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, ఒకవేళ రైతులు సొంతంగా ఈ ఖర్చులు పెడితే ధాన్యం ఖరీదుతో పాటు వారి అకౌంట్లో 21 రోజులలోపు జమ చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం రవాణాకు జి.పి.ఎస్ అమర్చిన వాహనాలలో మాత్రమే చేయటం ద్వారా మిల్లు పాయింట్ కు చేరే వరకు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యము, రైతు సేవకేంద్రం నుండి మిల్ పాయింట్ కు చేరిన తదువాత, అక్కడ మిల్లు యజమానులు రైతు సేవకేంద్రంలో సాంకేతిక సిబ్బందితో ధృవీకరించిన నాణ్యత ప్రమాణాల పరంగా అభ్యంతరాలను లేవనెత్తకుండా ఒకే విధమైన పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇందుకు కస్టోడియన్ అధికారిని నియమించడం జరుగుతుందని అన్నారు. క్లస్టర్ చేసిన ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చే నియమించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఎదురైన, కంట్రోల్ రూమ్ నంబర్ 9491392717 ను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి, తహసిల్దార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల పోరాటానికి ఎఫ్ ఆర్టీఐ మద్దతు: ప్రత్తిపాటి

**ఉద్యోగుల పర్మినెంట్ కు కృషి : ఉమ్మడి పోరాటానికి సిద్ధం**



**డైనమిక్,విజయవాడ బ్యూరో** న్యాయమైన విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఫోరమ్ ఫర్ ఆర్టీఐ మద్దతు ప్రకటిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ప్రకటించారు. సోమవారం విజయవాడ లో విద్యుత్ ఉద్యోగుల ధర్నా కార్యక్రమానికి చంద్రమోహన్ హాజరై కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల పర్మినెంట్ కోసం కృషి చేస్తామని చెప్పారు. యూనియన్ 3045 రాష్ట్ర అధ్యక్షులు మధుబాబు తో కలిసి ప్రత్తిపాటి చంద్రమోహన్ చర్చలు జరిపారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ఉమ్మడి పోరాటం చేయాలని వారు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులు 15 ఏళ్లకు పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులు గానే సేవలు చేస్తున్నారని , నాడు ఈ పద్ధతి ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే నేడు పర్మినెంట్ చేయాల్సిన బాధ్యత ఉందని , ఈ మేరకు ఉద్యమం మరింత దృఢ మైన స్థితిలో నడపాలని మధుబాబు తెలిపారు. కుల మత పార్టీ రహితంగా ఎఫ్ ఆర్టీఐ సహా చట్టం ద్వారా ఉద్యోగులకు అవగాహన కల్పించి హక్కుల సాధన కోసం కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు, అశోక్ పాల్గొన్నార

## చదుకోవాలంటే నాలుగు కిలోమీటర్లు నడవల్సిందే...

**ప్రభుత్వం ఆర్ టి సి బస్సు ఉదయం, సాయంత్రం నడపాలి**

**-దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ఆటో ఏర్పాటు చేయాలని తల్లితండ్రుల వేడుకోలు...**



**హుజూర్ నగర్, అక్టోబర్13, డైనమిక్** మేము నిరుపేద వర్గాలకు చెందిన పేద విద్యార్థులం మాకు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాము. మా చదువుల ప్రయాణం కోసం దాతలు లేదా ప్రభుత్వం ముందుకు రావాలని పేద విద్యార్థుల వినతి. ఇందుకు సంబందించి వివరాల్లోకి వెళ్ళితే సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన 12మంది విద్యార్థులు గుండ్లపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువు కొని పై చదువుల కోసం పక్క గ్రామం ఐన రఘునాథపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరడం జరిగింది. రెండు గ్రామాల మధ్య దూరం సుమారు నాలుగున్నర కిలోమీటర్లు దూరం ఉంటుంది. గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం తో విద్యార్థులం ప్రతిరోజు ఉదయం నడచి వెళ్లి తిరిగి సాయంత్రం గ్రామానికి కాలినడకన చేరుకుంటున్నారు. ఈ విషయం పై విద్యార్థులు మాట్లాడుతూ మాకు కాలి నడక కష్టాలు తప్పాలి అంటే ప్రభుత్వం ఆర్ టి సి బస్సు ఉదయం, సాయంత్రం నడపాలిలేదా మాకు ఉచితంగా సైకిళ్ళు అందచేయాలిలేదా దాతలు ఆటో ఉచితంగా ఏర్పాటు చేసి మాఎదుగుదలకు సంహరించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చండి..!

**మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి...**



**డైనమిక్,మాచర్ల** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలని నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 98 మంది నూతన ఉపాధ్యాయులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారందరికీ ఆయన అభినందనలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వ హయంలో ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు పాటు పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## దేశీయ ఉత్పత్తులనే వినియోగించాలి...

**దేశీయత మన ఆత్మ గౌరవం**

**జీఎస్టీ 2.0 పేద, మధ్య తరగతికి ఆర్థిక భరోసా...**

**మెప్మా పీడీ విజయలక్ష్మి**

**ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలో అవగాహన సదస్సు...**




**డైనమిక్,గుంటూరు** దేశీయ ఉత్పత్తుల వినియోగం.. మన ఆత్మ గౌరవమని మెప్మా పీడీ విజయలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు తూర్పు ఎం ఎల్ ఏ కార్యాలయంలో మెప్మా జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులు వినియోగించాలని, ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు అండగా నిలుస్తుందని చెప్పారు. దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించి, వీటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్య తరగతి ప్రజలకు వరమని పేర్కొన్నారు. ప్రతి నెలా ఇంటి బడ్జెట్ ను ఆదా చేస్తాయని, చిన్న వస్తువుల నుంచి పెద్ద కొనుగోళ్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో లాభం చేకూరుతుందని వివరించారు. ఈ నెల 18వ తేదీ వరకు జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పటికే ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. జీఎస్టీ భారతదేశం మొత్తానికి ఒకే పన్ను విధానాన్ని, ఒకే పన్ను రేట్లను తీసురూచ్చిందని తెలిపారు. దీంతో దేశమంతా ఒకే ఆర్థిక మార్కెట్‌గా మారిందని, తాజాగా సంస్కరించిన జీఎస్టీ విధానంతో దేశమంతా లబ్ధి పొందుతోందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసే వస్తువులపై సవరించిన జీఎస్టీ అమలవుతుందో లేదో సరి చూసుకోవాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో మఠంపల్లి మండల వాసి నేడు నామినేషన్ దాఖలు...




**హుజూర్ నగర్ ఆర్ సి అక్టోబర్ 13, డైనమిక్** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో సోమవారం నామినేషన్ వేసిన గిరిజనుల ఆశజ్యోతి, ఓయూ జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సఫావట్ సుమన్ నాయక్, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజా ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు కావస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వని పరిస్థితి ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి లంబాడీలకు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం గుర్రంపోడు 540 సర్వే నెంబర్లు లంబాడీలకు పోడు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలి. రాష్ట్రంలో ఉన్న గిరిజన తెగలు ఉన్న ఆదివాసులకు లంబాడీలకు ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం




**హుజూర్ నగర్, అక్టోబర్ 13,డైనమిక్** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు సోమవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. దేవాలయం నిత్య అన్నదానంలో 100 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.